

# విశ్వమోహిని

కాంచనమాల    వై.వి.రావు

శ్రీ జగదీశ్ ఫిలిమ్సువారి చిత్రము

శ్రీ

శుభమస్తు

శ్రీ జగదీశ్ ఫిలిమ్సు వారి

# మల్లీ పెల్లి

దర్శకుడు:

వై. వి. రావు

సంగీతం:

వి. రామచంద్రరావు

కవి:

బలిజేపల్లి లక్ష్మీకాంత కవి

---

స్టూడియో:

న్యూటోన్—మదరాసు

ఈ టాకీ గీతాలను
... మాస్టర్స్ వాయిస్
రికార్డులలో వినుడు

కథ :—వై. వి. రావు

కవి :—కవితాకళానిధి బలిజేపల్లి లక్ష్మీకాంత కవి.

## ముఖ్య పాత్రధారులు.

| | |
|---|---|
| వై. వి. రావు | కాంచనమాల |
| బలిజేపల్లి | బెజవాడ రాజరత్నం |
| రంగస్వామి | కాకినాడ రాజరత్నం |
| విద్వాన్ శ్రీనివాసయ్యంగార్ | మాణిక్యమ్మ |
| సత్యనారాయణ | రాజహంస భాగవతార్ |
| రామచంద్రమూర్తి | |
| కాశీ చెంచు | |
| విద్వాన్ నటేశయ్య | |

దర్శకుడు :

**వై. వి. రావు**

సంగీతం :

**వి. రామచంద్రరావు**

స్టూడియో:—న్యూటోన్—మదరాసు

# మళ్ళీ పెళ్ళి.

## కథా సంగ్రహము.

సంఘ దౌర్జన్యాలకు పాల్పడ్డ యొక అనాథబాలిక విషాదగాథను యీచిత్రం మీ కళ్ళయెదుట చిత్రిస్తుంది.

జనార్దనరావు పంతులుగారు ప్లీడరు. ఆయనకు ఒక్కతే కూమార్తె. పేరు లలిత. శారదాచట్టం అమల్లోనికి వస్తుందనే భయంచేత, వకీలు పంతులు ఆఱోయేటే లలితకు పెళ్లిచేశాడు. కాని దురదృష్టంవల్ల లలితకు వైధవ్యం వచ్చింది. పెరిగి పెద్దదైంది. ప్రపంచజ్ఞానం కల్గింది. సంఘంలో ఆమె జీవితం దుర్భరమైంది. జనార్దనరావుగారికి సంఘసంస్కారం అంటే గిట్టదు. సనాతన ధర్మం అంతా ఆతని విభూతిరేఖల్లోనూ, రుద్రాక్షమాలల్లోనూ వుట్టిపడుతూంటుంది.

కలియుగానందస్వామి అనేపేరుతో ఒక అవధూత, ఆవూళ్ళో ప్రవేశించాడు. పలుకుబడిగల వకీలును తనచేతిలో కీలుబొమ్మగా జేసుకొని సంఘంమీద అధికారం చలాయిస్తున్నాడు. స్వాములవారి తీర్థప్రసాదాలే స్వర్గ పాథేయాలని ప్రజల మూఢవిశ్వాసం. వకీలు పంతులు తన యింట్లో స్వాములవారి భిక్ష జరిపిస్తున్నాడు. అందఱితోపాటు లలిత తీర్థ ప్రసాదాలకు వచ్చింది. తీర్థం లలిత కివ్వబోతూ ఆమె నొసటగల కుంకుమరేఖను చూశాడు స్వామి. వెంటనే వుద్ధరిణె గిన్నెలో విసిరికొట్టి కండ్లెఱ్ఱజేశాడు. అంతకు కొంచెము ముందే యెవరో పేరంటానికని పిలవవచ్చి తెలియక పెట్టినబొట్టు అది. మతానికొక తీరనికళంకం వచ్చిందని సింహనాదం చేశారు నల్గురిలోను స్వాములవారు. అమ్మలక్కలందరు

అనరాని మాటలన్నారు. పాపం. కన్నీళ్ళతో బొట్టు తుడుచుకొని వెళ్ళిపోయింది లలిత.

సుందర్రావనే యువకుడు బి. ఏ. ప్యాసయ్యాడు. నిరుద్యోగి. వకీలు పంతులు యింటికెదురుగానే అతనియిల్లు. ఆతడు బాగా బతికిన కుటుంబానికే చెందినవాడు. అతనికి కమల ఒక్కతే చెల్లెలు. ఆర్థిక పరిస్థితులనుబట్టి సుందర్రావింకా ఆపిల్లకు పెళ్ళి చెయ్యలేదు. చిన్నప్పటినుండి లలితా కమలలు ప్రాణస్నేహితురాండ్రు.

వెంకట్రావు మంచి స్థితిపరుడు. వకీలు పంతులు మేనల్లుడు. సుందర్రావుకు ప్రాణమిత్రుడు. సుందర్రావుతోపాటు సంస్కారప్రియుడు. సుందర్రావు మాటంటే వెంకట్రావుకు వేదం.

లలిత తఱచుగా కమల యింటికి వస్తూపోతూండడంచేత, లలితాసుందరులకు ప్రేమ అంకురించి నానాటికి అభివృద్ధిగాంచింది. సంఘాన్నెదిరించియైనా లలితను పెళ్ళి చేసుకుందామనే సంకల్పం కల్గింది సుందర్రావుకు.

ఇంతలో ఒకనాడు వకీలు పంతులు దుర్మోహంచేత కమలను బలాత్కరించాడు. ఈ దౌర్జన్యాన్ని సహించలేక సుందర్రావు వకీలు పంతుల్ని చావకొట్టాడు. అందుకు ప్రతిఫలంగా సుందర్రావు జైల్లో పడ్డాడు.

అనాథ యువతులను లోకం నిర్నిమిత్తంగా శకించడం సైజం. ఐదారుమాసములు గడిచాయి. లలిత గర్భవతి ఐందనే అపవాదం ఆనోటా ఆనోటా వూరంతా అల్లుకుంది. సంఘం వకీలు పంతుల బహిష్కారం గూర్చి రాద్ధాంతసిద్ధాంతాలప్పుడే చేస్తూంది. ఆసంఘమే, చావసిద్ధమైన డెబ్భైయేండ్ల సభాపతికి పదునాలుగేండ్లపిల్లను వివాహం చేసింది. ఆహా! సంఘసాహసము! వకీలు పంతులు వూళ్లో తలెత్తలేకుండావున్నాడు. ప్రతిక్రియకోసం స్వాములవారితో ఆలోచించాడు. స్వాములవారొక ఔషధాన్ని ప్రసాదించారు. తినమని లలితను నిర్బంధించారు. లలిత తనయం దేదోషము



లేదనిన్నీ మందుమాకు యేమీ అవసరం లేదనిన్నీ ప్రతిఘటించింది. ఆమెను యేమరించి మందు యేఅన్నంమాటునో తినిపించవలెననిన్నీ, మర్నాడే శిరోముండనం జరిగించమనిన్నీ స్వామివారు శ్రీముఖం సెలవిచ్చారు. ఈ సంభాషణంతా విని రహస్యంగా యిల్లువిడిచి పోయింది లలిత. జైల్లోవున్న సుందర్రావుని చూచింది. లలితనుగురించిన అపవాదం అదివరకే సుందర్రావు చెవిని పడింది. ఆమెను వివాహం చేసుకుందామనే అభిప్రాయం మారిపోయింది. నిరాశురాలై ప్రక్కనే పారుచున్న నదీప్రవాహంలో పడి ప్రాణత్యాగం చేసుకుందామని బయల్దేరింది. దుర్భరావేదనతో ఒక చెట్టుక్రింద మూర్ఛపడిపోయింది.

మర్నాడు ఉదయాన్నే సుందర్రావు జైల్లోంచి విడుదలయ్యాడు. స్నానంచేసి మరీ యింటికి వెళదామని యేటికి వస్తూండగా, చెట్టుక్రింద పడివున్న లలితను చూశాడు. వెంటనే ఘోషాస్పత్రికి తెస్తూండగా అదివరకే లలితకోసం వెతుకుతూన్న వకీలు పంతులు నౌకరు రాముడు దారిలో కలుసుకున్నాడు. లలితను ఆస్పత్రిలో చేర్చారు. లేడీ డాక్టరు పరీక్షచేసింది. గర్భంకాదనిన్నీ, గర్భంలాగేవుండే ఒకవిధమైన జాడ్యమనిన్నీ నిర్ణయించింది.

చికిత్సకుగాను పాతిక రూపాయీలు తెమ్మంది. రాముడు వెంటనే యింటికిపోయి సుభద్రమ్మ (లలిత తల్లి) గారి నడిగి రెండు బంగారుగాజులు తెచ్చాడు. వకీలు పంతులు కోర్టునుండి యింటికివచ్చి ఆ వర్తమానం విని వెంటనే స్వాములవారితో చెప్పాడు. స్వాముఃవారి కుతంత్రంవల్ల సుందరుడూ రాముడూ చోరీనేరంక్రింద ఎరష్టయ్యారు. రాముడు సుందర్రావు విడుదలచేయబడి, అందరి సమ్మతిపై లలితాసుందరులకు కమల వెంకట్రావులకు వివాహము జరుగును. బర్మా బ్యాంకులో పైక మపహరించి తప్పించుకొని తిరుగుచున్న స్వామి దొంగయని తేలును.

---

ఓం

శుభమస్తు

# మళ్ళీ పెళ్ళి

## పాటలు—పద్యములు

### 1. పాట—రామజోగి.

ఆచార మతిశయించె - ఆదర్శమంతరించె
ఆడంబరంబు పెంచె - అజ్ఞానమావరించె
నిర్జీవమయ్యె జాతి - నిర్మూలమయ్యె నీతి
స్వార్థంబు లగ్గలించె - పరార్థముల్ లయించె
కర్మానుసృతిరహించె - ధర్మంబు తానశించె
తంత్రాలు దాపరించె - మంత్రార్థముల్ లయించె
అత్యాశలెల్లడాసె - సత్యంబురూపుమాసె
సంఘానదుర్మతంబు - సాగించె పాతకంబు॥



### 2. పాట—కమల - లలిత

క. ఆనందమేగా - వాంఛనీయము
అవనిబ్రతుకే - ఆశావశము
భావిసుఖమే - జీవితాశ॥ ఆన॥

క-ల. లేదునిరాశకు - ఇహసౌఖ్యంబు
ఆశాకిరణమే - ఆత్మకు జ్యోతి
సుఖవిహీనమగు - జీవితమేల॥ ఆన॥

### 3. పాట—కమల

కుంకుమమే - పావనమే
నయనమనో - మోహనమే
స్త్రీలకళా - జీవనమే ॥చెలి॥
శ్రీకరమే - శుభాకరమే
సుందరమే - మంగళమే
సురుచిరమే - సుమహితమే॥ కుంకు॥

మంగళగౌరీదేవివే - మనసిజ జనకుని రాణివే
జీవకళాఫలకంబే - లలితానికీ తిలకంబే
నయనమనో - మోహనమే
ప్రేమసుధా - సేవనమే ॥కుంకు॥

4. పాట — రామజోగి

మాయా మేయమురా - జగము కలి
మాయా మేయమురా - జగంబిది॥
కదిలెడు పెదవిన్ - రామమంత్రము
కనుసైగలలో - కామతంత్రము
కర్మయోగమునకే - గతిగలిగె॥
దానము - ధర్మము దైవంబగురా
మానవసేవయె - దేవుని సేవ
తారకమదియేరా - నీభవ
తారకమదియేరా - జీవా॥
గాలిదీపమీకాయము - తిరమా
మేలిమిగాదిది - మేడిపండురా
రాలిపోకమునుపే - మేల్కొనరా॥
పరవంచనకై - బాహ్యవేషముల
తిరుగకురా - యిది ఆత్మవంచనము
పరమార్థముగనరా - మతమదిరా॥

5. పాట — వెంకట్రావు

ప్రణయవతి - నాపైకోపమా
పలుకవిదేలా - నాప్రియురాలా
ప్రేమకునిది మేలా



నాతిరో - భూసురు - దూతగబంపిన
నాఁడీబిడియము - ఏమాయెనే॥ ప్రణ॥
నీదుసహోదరు - నవమానించిన
వాదునకా - కినుకా ?
ప్రమదావనిలో - విహారింతమురా
రాకాచంద్రముఖీ రుక్మిణీ॥ ప్రణ॥

6. పద్యం — భీష్మ

కృతపుణ్యంబున నీవు కోరినవరుండే నీకు చేకూరె, స
మ్మతమీవియ్యముమాకు, మాయుభయవంశస్ఫారకీర్తుల్ సము
న్నతిపెంపారఁ బతివ్రతా విహితపుణ్యశ్లోకవై, నీవు నీ
పతియున్ బూవును దావిగామనుఁడు సౌభాగ్యంబునన్ దల్లిరో॥

7. పద్యం — కృష్ణ - వెంకటరావు

పాలసుఁడున్మదుండు శిశుపాలుఁడు లోకవిరోధి వానిపా
పాలకు నెల్ల రుక్మిసగపాలు నన్గు దెగఁదూలనాడి క
య్యాలకుఁగాలుసాచు ననయం ; బది సైఁచితి నిమ్ముఁజూచి వి
య్యాలమటందిగానఁ బరిహాసము చేసితిఁగొంత సైఁపుమా॥

8. పాట — లలిత

కోయిలరో - యేదీనీప్రేమగీతి
యిల్లాలి - లాలిగీతి

గృహిణీమణీ గీతి
వినిపింపవే - హాయి - హాయి-- హాయివిూర॥ కో॥

భారతగృహిణీ - పావనమూర్తి
జాతికి - నీతికి - జీవనజ్యోతి
భారతజాయా - పతివిఖ్యాతి
ప్రేమసుధాగీతి॥ కో॥

9. పాట — వెంకట్రావు

లతాంగీ - ప్రేమవధూవరలీలా
పరిణయమె - శుభంబే
ప్రేమమధురమా - వైవాహికమే
ఇహపరతారకమే॥ శుభాంగీ॥

ప్రేమచరాచర - శోభారామము
ప్రేమమె - పుణ్యావశంబే॥ శు॥

ప్రేమారాధన - దైవారాధన
ప్రేమ సత్యశివంబే - శుభాంగీ
ప్రేమజీవన - సేవనమే గా
ఆనందానుభవంబే - శుభాంగీ
ఆనందానుభవంబే॥



10. పాట — లలిత - సుందరుడు

లలిత :- నాసుందర - సురుచిర - రూపా - రావో-రావో

సుందరం :-నాలలిత - సుమనో లతికా

లలిత :- ఆలతకునీవే కావే-జత-సుమనోహరనా-సుందర
నీవే వరసహకారము గావా

సుందరం :-ప్రణయసుమవాసంతీ - నా ప్రణయసుమ వాసంతీ
ఆవరసహకారము - వలపులు గులుకగ
వసంతలక్ష్మివి కావా
మాధవ లక్ష్మివి కావా

లలిత :- నా పున్నమచంద్రుడవోయీ - మరినేనే వెన్నెల
నోయీ
నాప్రేమకలానిధి వోయీ
నాజీవసుధానిధి వోయీ
నాచిరసౌభాగ్యమునీ వోయీ

సుందరం :-ప్రేమసరసీ హంసీ-నా॥ ప్రే॥

లలిత :- నామానస సరసికి రమ్మా
ఆప్రేమసుధామధుసీమ
ఇకనీవేనైనె - నేనే - నీవై

సుందరం :-నీవూ నేనొకటై

లలిత-సుందరం :-చిరపరమానందముతో-సుఖయింతము రావో
రావో-నాసురుచిర సుందరరూపా-రావో రావో॥

11. పాట—లలిత

మనోనాథ - గతియికేది
మనవియోగ - వనధిగడవ
చెలినిరోధమాయె మనకు॥ యావియోగ॥
పెనుతుపాను - విసరివీచె॥ మనో॥
విరహాభరము - చేత - నావ
విలయవార్ధి - నొరగుచుండె
పతివి - నీవు - పరులచేత
పాపి చెలికు - బడితి వోయి॥ ఈవియో॥

12. పాట—రామజోగి

మానిపొమ్మా - మానిపొమ్మా - మానిపొమ్మా
మానిపొమ్మ - వడి - మాయ నగరమిది
ప్రేమనగరికే - పయనంబై - ఇక॥ ప్రే॥
చిరనరకాన - చెడుసంఘూన
కరుణకులేదు - టికాణా
పొమ్మిక - ప్రేమనగరికే పయనంబై ఇఁక॥ మాని॥



మల్లీ పెళ్లిలో ఒక దృశ్యము

శ్రీ జగదీశ్ ఫిలిమ్సు వారి

రాబోవు తెలుగు చిత్రములు

కాంచనమాల, వై. వి. రావు

నటించు

1. చారిత్రాత్మకం 2. సాంఘికం

Sunday Times Press, G. T., Madras.



వాణీవారి చంద్రహాస